# జయహో చేతన్

సెల్ మోగుతోంది. తీసిచూశాను. పేరు డిస్‌ప్లే అవుతోంది. తమ్ముడు విశ్వం నుంచి కాల్. బటన్ నొక్కి 'హలో' అన్నాను.

''హలో! అన్నా నువ్వు కరీంనగర్‌కు అర్జంటుగా రావాలి. నీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాల్సి ఉంది'' చెప్పాడు.

''సంగతేమిటి...?'' అడిగాను.

''సవివరంగా మాట్లాడాలి. ఫోనులో కుదరదు. ఎట్లన్నా వీలుచేసుకొని రా!''

''సరే'' అని ఫోనుపెట్టేశాను.

'వీడు సస్పెన్స్‌లో పెట్టాడు. మనసు పరిపరివిధాల ఆలోచిస్తోంది. విషయం ఏమిటా అని!' తలపంకించు కుంటూ వంటింట్లోకి వెళ్ళాను.

తల ఊపుకుంటూ రావడంచూసి ''ఏంది ఏదో పత్తా యిస్తున్నావ్?'' భార్య శాంత అడిగింది.

''ఆఁ ఏం లేదు. విశ్వం ఎందుకో అర్జంటుగా మనూ రికి రమ్మన్నాడు''

''ఏందట?''

''ఏ విషయం చెప్పలేదు. అర్జంటుగా రమ్మ న్నాడు''

మనస్సును సస్పెన్స్ ఓవైపు పీక్కుతింటుంటే తయా రయి కాజీపేట నుండి బస్సులో కరీంనగర్‌కు బయలు దేరాను.

చిన్నప్పుడే మా తల్లి చనిపోయింది. అప్పటి నుండి మా నాన్న నేను, మా తమ్ముడు కలిసి ఉండే వాళ్ళం. వంటా, వార్పు అన్ని పనులు కలిసి మెలసి చేసుకునే వాళ్ళం. పెద్దయ్యాక వాడు లాయరు, నేను లెక్చరర్ అయ్యాం.

ఉద్యోగ రీత్యా కాజీపేటలో ఉంటున్నాను. వాడేమో స్వంత ఊళ్ళోనే ప్రాక్టీస్ చేస్తున్నాడు.

సాధారణంగా మేము కలుసుకున్నప్పుడు కుటుంబ సమస్యలు... మంచీచెడూ... హైదరాబాద్ నుంచి అమెరికా వరకు చుట్టివచ్చేవాళ్ళం. రాజకీయాలు..., సాహిత్యం, సమాజం, వ్యవస్థ... పలు అంశాలు స్నేహితుల్లా చర్చించే వాళ్ళం. అరమరికలు లేకుండా అన్నీ మాట్లాడుకునే వాళ్ళం.

విశ్వంకు ఇద్దరు మగపిల్లలు. ఆడపిల్లలు లేరు. ఆ పిల్లలమీద భార్యాభర్తలిద్దరికీ అమితమైన ప్రేమ. పిల్లలు బుద్ధిమంతులు కావడానికి వాళ్ళిద్దరు ఎంతో కృషి చేశారు. చదువు సంధ్యలు చెప్పించారు. క్రమ శిక్షణ, సంస్కారం నేర్పించారు. ఆ ఇద్దరు పిల్లలు ఇప్పుడు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. పెద్దోడేమో ఐ.ఐ.ఎమ్ బెంగుళూరులో... చిన్నాడేమో ఐ.ఐ.టి మద్రాస్‌లో ఉన్నారు.

మా తమ్ముడు, మరదలు ఎంత విశాలంగా కనిపించినా... పిల్లల విషయంలో స్వార్థం కనబడేది. ఎప్పుడూ వాళ్ళ పిల్లలని మా పిల్లలతో పోల్చుకునే వాళ్ళు. వాళ్ళ ఆలోచనా పరిధి 'తన' తర్వాతనే 'పర' కనబడేది. వాళ్ళ సర్కమ్ ఫరెన్స్ అంతే అనిపించేది.

విశ్వం పూర్తిగా మారిపోయాడు. అత్తవారింటి ప్రభావం వాడిమీద కనబడేది. మా ఇంట్లోమేం కలిసున్నప్పుడు ఉదయమే 8.30 గంటలకల్లా వంట పూర్తిచేసి భోజనం కూడా ముగించేవాళ్ళం. అప్పుడు ఆకలికి తట్టుకోలేకపోయేవాడు.

అలాంటిది పొద్దున ఏదో అల్పాహారం తీసుకుని మధ్యాహ్నం 2 గంటల వరకు ఆగుతున్నాడు. ఈమధ్య కాలంలో విశ్వంలో పారదర్శకత తగ్గిపోయింది. వాడిలోనే కాదు మా కుటుంబసభ్యులు చాలామంది నటిం

పంజాల జగన్నాథం

చడం నేర్చుకున్నారు.

తమ్ముడు, మరదలు తమ పిల్లల్ని మా పిల్లలతో కలువనియ్యకపోయేవారు. చెడిపోతారేమోనన్న భయం వాళ్ళ కళ్ళల్లో కనబడేది. పిల్లల్ని ఫ్యాటర్నల్ రిలేషన్స్‌కు వీలయినంత దూరంగా ఉంచేవాళ్ళు. దీనితో పిల్లలకు, మాకు సాన్నిహిత్యం లేకుండా పోయింది. వాళ్ళని 'బ్రాయిలర్ కోళ్ళలా పెంచారా..., సోషల్ మూవ్‌మెంట్ లేకుండా చేస్తున్నారా...' అని అనిపించేది.

కాని పిల్లలకు బయటి ప్రపంచం బాగానే తెలుసు! బుర్రలో ఏవేవో ఆలోచనలు తిరుగుతూ ఉంటే కరీం నగర్ బస్టాండ్ వచ్చేసింది. ఆలోచనల సుడిగుండంలో సమయమే తెలియలేదు.

ఆటో తీసుకొని తమ్ముని ఇంటికి బయలుదేరాను. పది నిమిషాల్లో ఇల్లు చేరాను. దర్వాజలో తమ్ముడు విశ్వం, మరదలు సంధ్య నాకోసం ఎదురు చూస్తు న్నారు. ముఖాల్లో ఆందోళన కనబడుతోంది. నన్ను చూసి విశ్వం, సంధ్య లోనికి దారితీసారు.

నేరుగా బాత్రూమ్‌కు వెళ్ళి ఫ్రెషప్ అయి హాల్లోకి వచ్చి కుర్చీలో కూచున్నాను.

విశ్వం ఫ్యాన్ వేశాడు. సంధ్యలోనికి వెళ్ళి ఓ గ్లాస్ చల్లని మంచినీళ్ళు తెచ్చి ఇచ్చింది. తాగాను. సంధ్య నిండా కొంగు కప్పుకుని ఓరగా గోడకానుకుని నిల్చుంది.

విశ్వం నాకెదురుగా కుర్చీలో కూచున్నాడు. వాడి ముఖ కవళికల్లో 'విషయం ఎట్లా మొదలుపెట్టాలా...!' అన్న సందిగ్ధావస్థ కనబడు తోంది. లిప్తకాలం నిశ్శబ్దం. గొంతు సరాయించుకొని మొదలుపెట్టాడు.

''అన్నా! చేతన్... చేతన్...'' అంటూ తటపటా యించసాగాడు.

''ఆఁ... చేతన్... వాడేమి చేశాడు?'' ఆత్రుతగా అడిగాను.

''చేతన్ ఓ రోజు నన్ను బైక్‌మీద సాయిబాబా గుడికి తీసుకుపోయాడు. బాబాను దర్శనం చేసుకుని మండ పంలో ఓ మూల కూచున్నాం. కళ్ళు మూసుకుని 'బాబా'ను ధ్యానం చేసుకుంటున్నాను.

''నాన్నా'' నెమ్మదిగా పిలిచాడు చేతన్. కళ్ళు తెరుచు కున్నాయి. సూటిగా వాడి కళ్ళలోకి చూశాను. ఏవో ఊహకందని భావాలు కనిపిస్తున్నాయి. ఏదో బెదురు... భయం కలగలిపిన భావాలు.

''చేతన్ ఏమిటా తడబాటు సంకోచించకు విషయ మేమిటో చెప్పు'' సానునయంగా అడిగాను.

''నీవు టెన్షన్ పడకూడదు. శాంతంగా విని ఆలో చిస్తానంటే చెబుతాను''

గుండె నిబ్బరం చేసుకుని ''పర్వాలేదు చెప్పు'' అన్నాను.

''నాన్నా నేనొక అమ్మాయిని ప్రేమించాను. ఆమె నా క్లాస్‌మెట్. మా పరిచయం ఎస్.ఎస్.సి నుంచే మొద

## అంతటా నేనై

విరబూసిన పారిజాత సుమముల అలముకున్న తావినై
మందార మూలకలల్లిన బంగారపు దారమునై
ఆరాధనాలయమున వెలుగు చిమ్మిన దీపకళికనై
సంబరమున అంబరానికెగసిన తారాజువ్వనై
వర్షం కురిసిన తిమిరంలో మెరిసిన మిణుగురునై
సాగర కెరటాలపైన అల్లనల్లన సాగే పగడాల పడవనై
నిశ్శబ్ద నీరవ నిశీధిలో మెరిసిన విద్యుల్లతనై
గ్రీష్మంలో చల్లగా కురిసే తొలకరి జల్లునై
పాలబుగ్గల పాపాయి బోసినోటి నవ్వులు నేనై
అరవిరిసిన వయ్యారి కన్నె గులాబి నేనై
పూవు పూవున చేరి జుంటి తేనెల గ్రోలు మధుపమునై
వేకువలో పూల రేకులపై నిలిచిన హిమబిందువునై
అందాల వనములో కనువిందు చేయు సీతాకోక చిలుకనై
చెలికాని గుండెలో పరవశాన ఒదిగిపోవు చెలియనై
రెక్కలొచ్చి నింగికెగిరిన విహంగమునై
అలలపై తేలియాడు అందాలొలికే రాయంచనై
నిలిచిపోనా అంతటా నేనై నేనై!

ఎ.అన్నపూర్ణ

లయింది. పేరెంట్స్‌ను ఒప్పించి పెళ్ళి చేసుకోవాలను కున్నాం. ఇంతవరకు మేం మా లిమిట్స్ దాటలేదు. షి ఈజ్ ఆల్సో యాన్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్. ప్రేమ వ్యవహారంలో పడి ఏనాడు చదువును అశ్రద్ధ చేయ లేదు'' క్లుప్తంగా తన ప్రేమ వాచకం విప్పాడు.

ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాను. మెదడు అచేతన మయింది. ముఖానికి చెమటలుపట్టాయి. మనస్సు కొద్ది సేపు ఆలోచించడం మానేసింది. వాడి మొహం చూస్తే

## మన తెలుగు

మన తెలుగువారి పోరాట పటిమ గొప్పతనాన్ని
స్వాతంత్ర్యపోరాటంలో చూపాము
మన దీక్షాదక్షతలెంత విలక్షణాలో
ఆంధ్రరాష్ట్ర సాధనలో చూపాము
తేనె తీయని భాష, మన తెలుగు భాష
పోతన, తిమ్మన, పెద్దన్నలందరూ
త్రవ్విపోసిన తెలుగు భఋషా సౌందర్యాలు
తనివితీర దెంత ఆస్వాదించినాగాని!
భాగవత, భారతాలు, ప్రబంధాలు
మనకున్న మహాభాషా సౌందర్యనిక్షేపాలు!
తెలుగు సాహిత్యమొక తీరని దాహం!
తీసినకొద్దీ తేనెలూరు ద్రాక్షాపాకం!
పలపట్టెను గ్రహణమీనా ఓ భాషకు!
ఆంగ్ల మాక్రమించె సింహభాగము!
ఆంగ్ల మాధ్యమాల్లో చదువులు,
అమ్మ భాషను కాటేస్తోంటే
నాగరికత యిదేనన్న అపోహతో
ఆత్మవంచన చేసుకున్నామిన్నాళ్ళూ!
జరుగుతున్న అపచారం గుర్తెరుగక
భాషకు చెరుపు జరుగుతుంటే
వింత చూచిన చూస్తున్న జనం, మనం!
ఆంగ్ల మాధ్యమాలలో చదువులు
అమ్మభాషను కాటేస్తుంటే
నాగరికత యిదేనన్న అపోహతో
ఆత్మవంచన చేసుకుంటున్నాం!
మూలాలను మరిచిపోతున్నా
చీమకుట్టిన బాధైనా లేదే మనకు!
చెఱుపు అంతా జరిగిపోతుంటే
వింత చూస్తున్న జనం మనం!
ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ
అమ్మని వృద్ధాశ్రమంలో అప్పగిస్తూ
అమ్మభాషను అశ్రద్ధ చేస్తున్నాం!
అమ్మ బాధ్యతకు తీరిక లేదన్నాం!
టీ.వీల, మూవీల ఆంగ్లపదవాడకం
జనాలపై చూపెను పెనుప్రభావం!
తెలుగు పదాలు నోటికి రావు!
ఆంగ్లపదాల నర్తన పెదవులపైన!
చిన్నా పెద్దా ప్రతి ఒక్కరం
ఆలోచించాల్సిన సమయమిది!
ఆత్మగౌరవ క్షణం యిది!
జవం, జీవంపోసం భాషను
జాగృతం చెయ్యవలసిన వేళయిది!

55

విపరీతమైన మానసిక ఒత్తిడి నుండి రిలాక్స్ అయినట్లుగా ఉంది.

''ఆ అమ్మాయి మనస్సు కనుక్కున్నావా?'' అడిగాను.

''నేను లేకుండా బ్రతకలేనంటోంది'' వాడి జవాబు.

''ఈ రీతి, రివాజు మన వంశంలోనే లేదురా...! జీర్ణించుకోలేకపోతున్నానురా! ఇదంతా మీ వయస్సు ప్రభావంరా. అమ్మాయికి నచ్చ చెబుతాను. మనసు మార్చుకో'' సమజాయించ ప్రయత్నించాను.

''ససేమిరా'' అన్నాడు.

''అన్నా నీకు తెలుసు! వాడిని ఎంత ప్రేమగా... క్రమశిక్షణగా పెంచానో...! సాంప్రదాయాలకు, సంస్కృతికి కట్టుబడిన మన కుటుంబాల్లో ఇదో చిత్రమైన అనుభవం. ప్రేమకు ఎల్లలు లేవంటూ సాంప్రదాయపు కట్టుబాట్లను తెంచుకుని తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక నిర్ణయమట. సనాతన సాంప్రదాయాల చూరును పట్టుకుని వేలాడుతోన్న మనం మారాలట! ఎందుకో నా మనస్సు ఒప్పుకోవడంలేదు''

''విశ్వం! కాలానుగుణంగా మారాలి. ఇదో మార్పు! కుల, మతాలకు అతీతమైన ధోరణి రాబోతోంది. మన తరం ఆ ధోరణిని రిసీవ్ చేసుకోలేకపోతోంది. అకస్మాత్తుగా జరిగే అనూహ్య పరిణామాలకు, మనస్సులో సంఘర్షణ జరుగుతోంది. ఇపుడు మనం ఆ స్థితిలోనే ఉన్నాం. పరిస్థితులకు అనుగుణంగా సర్దుకుపోవాలి అంతే!''

''అంతేనంటావా! అన్నా నీకు తెలుసు. వాడు చదువులో స్టేట్ ర్యాంకర్. ఎక్స్ట్రాకరికులర్ ఆక్టివిటీస్‌లో టాపర్. మంచి యాంకర్. యూనివర్సిటీ నిర్వహించే పలు కార్యక్రమాల్లో వ్యాఖ్యాతగా వ్యవహరించాడు. యూనివర్సిటీ నుండి వెలువడుతున్న 'సైన్స్ బులిటెన్'కు ఎడిటర్. అలాగే డ్రామాలు, డ్యాన్సలు... అనేక సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల్లో ముఖ్యభూమిక పోషించేవాడు. వాడొక వర్సటైల్. ఉస్మానియా యూనివర్సిటీలో బి.ఇ. డిస్టింక్షన్‌లో పాసయ్యాడు. క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఇన్ఫోసిస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా జాబ్ పొందాడు. ఇన్ని అర్హతలు ఉన్న వాడు తన జీవిత భాగస్వామిని నిర్ణయించుకోవడంలో తప్పు చేస్తాడంటావా...! ఎటూ పాలుపోవడంలేదన్నా!''

''చింతించకు విశ్వం. నేటి యువత అట్లా ఉంది. వాళ్ళ నిర్ణయాలు ఫాస్ట్! వాళ్ళ జీవితం ఫాస్టు. ఆలోచనా సరళిలో వాళ్ళకు, మనకు బహు దూరం. ఆ దూరాన్ని మనమే తగ్గించుకోవాలి. రాజీపడాలి! పెళ్ళి చేసుకుంటే కెరీర్ డెవలప్‌మెంటుకు ఆటంకమని భావించే నేటి యువతరంలో చేతన్ నాకు ప్రత్యేకంగా అనిపంచసాగాడు. వాడు ఏది మాట్లాడినా... ఏ టాపిక్ మొదలుపెట్టినా కేరీర్ డెవలప్‌మెంత్‌తో ముడిపెట్టిన వీడేనా...! ఒకింత నాకు ఆశ్చర్యమేస్తోందిరా!''

''విశ్వం! ఓసారి చేతన్‌తో నేను జనరల్ విషయాలు మాట్లాడుతున్నప్పుడు 'వైవాహిక జీవితం గురించి నీ అభిప్రాయం ఏమిటి.' అని కాకతాళీయంగా అడిగాను''

''పెదనాన్నా లక్ష్యంపట్ల నిబద్ధత, పట్టుదల ఉన్న వారికి పెళ్ళి ఒక ఆటంకం కాదు. కాకపోతే తాను చేరు

54 తెలుగుకు నవ్య తేజం తేవాలని
అమృత భాషగా మార్చాలని
ఆకాంక్షిస్తూ అనుక్షణం
పరిశ్రమిద్దాం భవితకోసరం!
పిల్లలు యింట్లోవున్న ఆ కాస్తసేపైనా
మాతృభాషలోనే మాట్లాడుకుందాం!
అప్పుడు తెలుస్తుంది వారికి తెలుగులో తీపి!
అర్థమౌతుంది అమ్మభాషకమ్మదనం!
కార్పొరేట్ స్కూళ్ళలో చదువుతున్నా!
ఇంట్లో వున్న కుటుంబ సభ్యులతో
పిల్లలు తెలుగులో భాసించే అలవాటు
తల్లీ, తండ్రీ చెయ్యాలి బాధ్యతగా!
''మమ్మీ-డాడీ!'' సంస్కృతిని విడనాడి
''అమ్మా-నాన్నా!'' పిలుపులు అలవడాలి
అప్పుడే గృహాల్లో ఆత్మీయత విరుస్తుంది
అమ్మ భాషపై ఆరాధన కలుగుతుంది

**వల్లూరిపల్లి లక్ష్మి**

కోవాలనుకున్న గమ్యం దిశగా నిరంతర కృషి జరపాలి'' అదీ వాడు ఇచ్చిన సమాధానం.

''విశ్వం ఆ అమ్మాయి మన వాణ్ణి నిజంగానే ప్రేమిస్తుందా? కుటుంబ బ్యాగ్రౌండేమిటి? కనుక్కున్నావా?''

''ఆఁ. కనుక్కున్నాను. సాంప్రదాయ కుటుంబం. ఇల్లు... ఆస్తి బాగానే ఉన్నాయన్నారు. అమ్మాయి నాన్న బిజినెస్ చేస్తాడట! తెలిసినదాన్ని బట్టి బాగానే అనిపించింది''

ఈ రోజుల్లో ఇంజనీరింగ్ కాలేజీల సంఖ్య, విద్యార్థుల సంఖ్య లెక్కకు మించి పెరిగిపోయాయి. బైకులపై, బస్సుల్లో, ప్లాట్‌ఫామ్‌లపై ఎక్కడ చూసినా కిటకిటలాడిపోతున్నారు.

ఎథిక్స్, మోరల్స్ తగ్గిపోయాయి. ఫాస్టు ఫ్యాషన్స్, బైకులు, కార్లల్లో షికార్లు, పబ్‌లు, క్లబ్‌లు, సినిమాలు, ఐస్‌క్రీం బార్‌లు, పిజ్జాలు, బర్గ ర్‌లు.. విచ్చలవిడిగా తిరగడం ఎక్కువయిపోయింది. అబ్బాయిలు, అమ్మాయిలకు సైట్ కొడుతున్నారో...!? ఎవరిని ఎవరు ట్రాప్ చేస్తున్నారో తెలియని పరిస్థితి.

సంస్కృతి ఎటు పయనిస్తుందో చెప్పలేని స్థితి. అంతా ఉరుకుల పరుగుల జీవితం...! మనవాడు మాత్రం ఈ విషయాల్లో తప్పులో కాలేయలేదనిపిస్తోం

## మి నీ కవితలు

### అతడు

నోట్లతో ఓట్లను
కొన్నానని
గెలిపించిన
జనాన్ని మరిచేవాడు

### బంధం

కొత్త పెళ్ళికూతరు
ఇంటి అడుగుపెట్టింది
ఆ ఇంటి బంధానికి
ఓ గొలుసు కలిసింది

### ప్రైవేట్ స్కూల్

తల్లిదండ్రుల
జేబుల్లోని ధనం
వారి పిల్లల ఫీజులతో
నిండే భోషాణం

### మేఘం

రైతు కళ్ళలో
కనిపించే
ప్రతిబింబం
వర్షిస్తే హర్షం

### టివీ

సీరియళ్ళ
ఖార్ఖానా
ఆడవాళ్ళ ముచ్చట్లకు
మంచి ఖానా

### చీర

ఆరుగజాల
అందమైన దస్త్రం
ధరించిన
మగువలకే
ఇది రాజదర్పం

59

దన్నా! ఏం చేయాల్నో అర్థంకాని అయోమయ స్థితిలో ఉన్నాను'' దీర్ఘంగా నిట్టూరుస్తూ చెప్పాడు! చేతన్ జ్ఞాపకాలు నా మనస్సులో మెదలసాగాయి.

❖ ❖ ❖

చేతన్ ఇన్‌ఫోసిస్‌లో జాబ్ చేస్తూనే 'క్యాట్' రాసాడు. ఓరోజు చేతన్ ఫోను చేసి ''పెదనానా నేనే ఐఐఎమ్ బెంగుళూర్‌లో సెలక్టు అయ్యాను. ఆఫర్ లెటర్ వచ్చింది'' అని చెప్పాడు. వాడి మాటల్లో ఆనందం తొణికిసలాడింది. అపుడు నాకనిపించింది. వాడు ఏదైనా సాధించగలడనీ...!!

వాడి సక్సెస్‌ను పురస్కరించుకుని తను చదువుకున్న హైస్కూల్ హెడ్‌మాస్టర్ వాళ్ళ విద్యార్థులకు వీడి స్పీచ్‌ని ఏర్పాటు చేశాడు. ఇన్‌స్పిరేషన్ కోసం! ఆ కార్యక్రమానికి 'నీవు కూడా రా పెదనానా' అంటే వెళ్ళాను.

చేతన్ తన స్పీచ్‌లో ఓ పిట్టకథ చెప్పాడు. అది ఇంగ్లీషు మీడియం స్కూలు. న్యారేషన్ అంతా ఇంగ్లీషులోనే నడిచింది. 'ఓ గున్న ఏనుగును చైన్‌తో బంధిస్తారు. నన్ను కట్టివేశారు అని అది గడబిడ చేయకుండా గమ్మున బుద్ధిగా ఉంటుంది. అలా బంధిస్తూ ఉంటాడు. దానికి అలా బుద్ధిగా ఉండడం అలవాటయి పోతుంది.

ఏనుగు పెద్దయ్యాక కూడా చైన్‌తో బంధిస్తే ఆగిపోయింది. చైనును తెంచుకోలేదు. అంటే ఆ ఏనుగు మైండ్‌సెట్‌అప్ అలా తయారయింది. దేనికయినా మైండ్‌సెంట్ ప్రధానం అనేది దాని సారాంశం! నేను చదువగలను.దీన్ని సాధించగలను అనే పాసిటివ్ మైండ్ సెట్ అప్‌ను అలవర్చుకోవాలనేది వాడు పిల్లలకు వివరిస్తుంటే అబ్బురపడ్డాను. ఆ 'పాసిటివ్' దృక్పథం నన్ను బాగా ఆకర్షించింది. పిల్లలకు మోటివేటివ్‌గా, ఇన్పిరేటివ్‌గా ఉంది.

ఇంటికొచ్చాక అదే విషయం చేతన్‌తో అన్నాను. సంతోషంతో చిరునవ్వు నవ్వాడు.

''మీ యువతరం ఈ దేశంలో ఉన్నత చదువులు చదివి పరిశోధనలు చేసి, విజ్ఞానాన్ని ఆర్జించి ఊడిగం మాత్రం విదేశాల్లో చేస్తోంది. సమంజసమేనా...? డబ్బు సంపాదనే ధ్యేయమా? ఈ మేధోవలస దేశానికి నష్టం కాదా...?'' కొంచెం విమర్శనాత్మకంగా నిలదీశాను.

నా ప్రశ్నలకు కొంచెం పజిల్ అయ్యాడు.

''పెదనానా నీ వర్షన్ కరెక్టే! అయితే వాళ్ళు మాత్రం చదివిన చదువుల్నీ, సముపార్జించిన నాలెడ్జిని వృధా చేసుకోమంటారా..? ఇక్కడ మా ప్రతిభకు తగ్గ అవకాశాలు దొరకడంలేదు. 'బ్రెయిన్ డ్రెయిన్'ను ఆపాలంటే మన ప్రభుత్వాలు తగినన్ని కంపెనీస్, ఇండస్ట్రీస్ స్థాపించి జాబ్ ఆపర్చునిటీస్ కల్పించాలి. దానికి తగ్గట్టుగా ప్రభుత్వ పాలసీలు మారాలి. నిరుద్యోగ నిర్మూలన చేపట్టాలి. అంతవరకు ఇది కొనసాగుతూనే ఉంటుంది''.

చేతన్ మాటలకు ఆశ్చర్యపోయాను. వాడి మాటల్లో వాస్తవం ఉందనిపించింది. బుర్రలో ఏవో ఆలోచనలు, జ్ఞాపకాలు తరంగాలుగా తిరుగుతున్నాయి. 'అన్నా' అన్న పిలుపుతో ఈ లోకంలోపడ్డాను.

''అన్నా ఏమాలోచిస్తున్నావ్?'' తమ్ముడు అడిగే సరికి తేరుకుని...

''ఒరేయ్ విశ్వం ఏ తండ్రయినా తన కొడుకు ఎంత ఎదిగినా ఎంత అనుభవం సంపాదించినా, ఇంకా చిన్న పిల్లవాడే అనుకుంటాడు. కన్న వాళ్ళ మనస్సు అలాగే ఆలోచిస్తుంది. చేతన్‌లో ఆలోచనా విధానం ఎంతో పరిణతి చెందింది. వాడు ప్రతీ విషయాన్ని లోతుగా పరిశీలిస్తున్నాడు. విశ్లేషిస్తున్నాడు.

వాడు విశ్లేషిస్తున్నతీరులో నిర్దుష్టత, నిజాయితీ, వాస్తవికత అగుపడుతున్నాయి. వాడి డిస్కషన్స్ ఎక్కడో తెలియని దూరతీరాలకు తీసు కెళ్ళిపోతున్నాయి. ఒరే విశ్వం చేతన్ గురించి బెంగపడా ల్సింది, చింతించా ల్సింది మీలేదు. వాడు తన జీవితా నికి సరైన మార్గాన్ని ఏర్పరచుకోగల యోగ్యుడు.

చేతన్ who will reach peak level in the field what ever he chooses. నువ్వేమి. సంకోచించకు. వాడి ఇష్టప్రకారం వాడికి నచ్చిన అమ్మాయితో పెళ్ళిచెయ్యి. పెద్దలుగా మనం ఆలోచించాల్సింది వాళ్ళ జీవన భృతి దానికి తగిన ఆర్థిక వనరులు. ఎలాంటి కలతలు లేకుండా సంసారం సాఫీగా సాగడం...! ఆశీర్వదించు. జయహో యువత! జయహో చేతన్ అనాల్సిందే!''

''అంతేనంటావా...!!'' దీర్ఘంగా ఊపిరిపీల్చాడు విశ్వం. విశ్వం ముఖంలో మేఘాల్లా కమ్ముకున్న అనుమానపు పొరలు క్రమంగా తొలిగిపోయాయి. నిశ్చింతగా కనబడసాగాడు.

''మరి వెళ్తాను'' అంటూ లేచాను.

''బావా వంట సిద్ధం చేశాను. భోంచేసి వెళ్ళండి!'' తలుపు చాటునుండి మెల్లగా అంది సంధ్య.

మరదలు మాట కాదనలేక భోంచేసి బస్సులో కాజీపేటకు బయలుదేరాను. ■